# డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం

(Accredited with NAAC 'B' Grade, UGC-12(B) Status, 2(F) Certified and ISO 9001:2015)

# Dr.BRAU News Recap

(Bi-Lingual In House Journal)

ESTD.2008



ETCHERLA - SRIKAKULAM, (A.P.) INDIA-532410 **JAN - FEB, 2024** Tel.No.08942-240900, www.brau.edu.in




## VC DESK

గ్రామీణ, గిరిజన ప్రాంతం అధికంగా కలిగిన శ్రీకాకుళం జిల్లాలో ఏర్పడిన డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం దశాబ్దన్నర కాలంగా ఉన్నత విద్యారంగాన ప్రగతి దాయకమైన పయనాన్ని కొనసాగించింది. ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్ కోర్సులతో ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యాసేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తుంది. ఈ కోర్సులను మరింత నాణ్యతాయుతమైన, ప్రయోజనకరమైన విధంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు ప్రయత్నం నేడు జరుగుతున్నది. విద్యార్థులను నైపుణ్య వంతులుగా, సమాజ ప్రగతిలో భాగస్వాములు చేయడమే డా. బిఆర్ఏయూ ముఖ్య లక్ష్యం. మరోవైపు పాలన, బోధన, ఇతర సేవలను వేగవంతంగా, పారదర్శకంగా జరిగేందుకు పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్రంలోనే అవనీతి రహిత విశ్వవిద్యాలయంగా డా. బిఆర్ఏయూ ఉండేలా ప్రణాళికలు రూపొందించాం. బోధన, బోధనేతర సిబ్బందికి పలు సామాజిక, సాంకేతిక అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని వర్శిటీ అభివృద్ధిలో పాలుపంచేకునేలా చేయనున్నాం. ఉపకారవేతనాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నిధులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ కెరీర్‌ను మంచిగా మలుచుకోవాలి. ఎందరో మహానీయులు పుట్టిన సిక్కోలు నేల నుంచి స్ఫూర్తి పొంది నేటితరం ఆ దిశగా పయనించాలి. ఇందుకు విద్య అతి ముఖ్యమైన సాధనంగా భావించి డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వర్శిటీని తీర్చిదిద్దనున్నాం.

**Prof. Kalangi Remi Rajani**
Vice-Chancellor
Dr. B. R. Ambedkar University, Srikakulam






## Vice-chancellor greets the Governor & the Chairman of APSCHE

The Hon'ble Vice-Chancellor **Prof. Kalangi Remi Rajani** greets His excellence, The Chancellor of Dr. BRAU, S Abdul Nazeerat in Raj Bhavan, at Vijayawada on Feb 2nd, 2024. After officially taking up the charge as the Vice-chancellor, Prof. K.R. Rajani formally greeted and invited him for the upcoming convocation, conducted by Dr. BRAU. She met The Chairman of AP Higher Education Council Prof. K. Hema Chandra Reddy and asked to provide assistance to the Emerging University.



## Assumed Charge

Prof. Kalangi Remi Rajani assumed charge as the vice-chancellor of Dr. B.R. Ambedkar University-Srikakulam on Jan 18th, 2024. The state government has appointed her as Vice-Chancellor for three years tenure. She was the first woman Vice-Chancellor for Dr.BRAU and also first woman professor in the area of philosophy occupied as Vice- Chancellor in India. On this occasion the University fraternity gave her a warm welcome. She paid floral tributes to statesman and father of Indian constitution Dr. BR Ambedkar statue in the campus before taking the charge.






## New initiatives

After assuming the charge as Vice-Chancellor Prof K.R. Rajani reviews both academic and administrative activities in the University. She has constituted different committees to get the details about certain administrative issues. She wants to identify the root cause of those problems and resolve it at earliest possible. Hon'ble Vice-Chancellor constituted Grievance committee to get back the information regarding the problems faced by the teaching and non- teaching staff. She also constituted three committees, A committee to examine the matters relating to newly utilizing the services from the AGS Man Power services, implementation of rule of reservation in appointments in the campus, stoppage of services (from 30-06-2023) of certain teaching faculty engaged by the university on contract basis. Hon'ble Vice Chancellor launched a face book page as "Vice-chancellor Spotlight Dr. BRAU, SKLM" to directly interact with the stakeholders on Jan 26 th , 2024. She wants to connect with University fraternity through Social media platform.



## edX courses will open up new opportunities

The Government of Andhra Pradesh introduced edX courses at higher educational institutions to bring new opportunities to the students. The Government of A.P recently signed a Memorandum of Understanding (MoU) with edX, a global e-learning platform that conducts Massive Open Online Courses at to free of cost. The new initiative taken by the government will be helpful 12 lakh students, who are supposed to chose their subjects from

(Continue on 2nd page)

## edX courses will open up new opportunities

(Continued from 1st page)

more than 1,800 modern and emerging courses. The Andhra Pradesh State Council for Higher Education (APSCHE) gave directions to 26 State Universities and higher learning institutions for implementation of these courses.

On the occasion of MOU, Mr Y.S. Jagan Mohan Reddy, the Chief Minister of Andhra Pradesh expresses his happiness and said that this new initiative will usher a golden chapter in the history of higher education in A.P. The government put all its efforts to bring quality education in the State, it makes the students globally competitive, he added. While interacting with stakeholders through virtual mode, he appealed the student community to utilize this opportunities provided by the government. The Chief Minister asked the Vice-Chancellors to introduce modern courses in their respective Universities with new technology and improve the online learning capabilities of students.



Prof. K.R.Rajani, Vice Chancellor, Dr B.R. Ambedkar University felt that the MOU with edX will open new opportunities for the students. The initiatives take by the government will bring drastic changes in education sector. The budding Universities like Dr BRAU will benefit more from the online courses.

As per the direction of APSCHE, Dr BRAU conducted common Board of Studies (BOS) meeting on February 15, 2024 resolved to adopt and introduce the edX courses in the UG, PG. programmes. University Registrar Prof. B. Addai chaired and coordinate the common BOS meeting took the decision accordingly.

### Ink Pact :



Dr. BRAU and AP Innovation Society (APSI) signed an agreement to collaborate in startup engagement. The Memorandum of Understanding (MoU) was finalized at a meeting with the officials of Dr.BRAU and APSI on Jan 25th, 2024. Society CEO T.Anil Kumar, versity Registrar Prof. B.Addai and others participated in this programme.

## Interaction with versity communities:



The Hon'ble Vice-chancellor, Prof. Kalangi Remi Rajani recently engaged with both the teaching and non-teaching staff, as well as the students, emphasizing the importance of adhering to prescribed schedules and college directives. In a proactive role, Prof. Rajani urged students to prioritize studies and class room work, assignments, underling the significance of dedicated focus in academic pursuits.

During these interactions, Prof. Rajani articulated the necessity for all members of the academic community strictly and here to specified timings and follow college instructions meticulously, for students, the emphasis was placed on the importance of concentrating on their students and class room activities'. Prof.Rajani directive resonated with the understanding that academic success is contingent upon a continual effort and individual attention to coursework. By instilling this sense of commitment the Vice Chancellor seeks to foster atmosphere conducive to learning and personal development.



## అభినందన





తమ విభాగానికి చెందిన పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కె. ఆర్. రజని, డా.బి ఆర్ఏయూకు వైస్- ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం తత్వశాస్త్ర శాఖ అధ్యాపకులు, పరిశోధకులు మర్యాద పూర్వ కంగా జనవరి 24న కలిసి అభినందనలు తెలియ జేశారు. ఆచార్య రజని హాయంలో డా. బిఆర్ఏయూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేసి ఈ సందర్భంగా శాలువతో సత్కరించారు.

## వేడుకగా 75వ గణతంత్ర దినోత్సవం



75వ గణతంత్ర దినోత్సవాన్ని డా.బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీలో ఘనంగా నిర్వహించారు. మూడు రంగుల జెండాలతో కేంపస్ అంతా కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో భాగంగా వీసీ ఆచార్య కె.ఆర్.రజని ముందుగా డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. అనంతరం ఎన్‌సిసి కేడెట్ల వందనం స్వీకరించారు. తర్వాత, మువ్వెన్నల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ... డా.బిఆర్ఏయూ విశిష్టత పెంచేందుకు వర్శిటీ ఉద్యోగులంతా పారదర్శకంగా, అంకితభావంతో పనిచేయాలన్నారు. కుల, మత, జాతి విభేదాలు లేని సమాజ స్థాపనలో విద్యావంతులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, అధ్యాపకులచే ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వర్శిటీ నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను వీసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.అడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో పాల్గొన్న వర్శిటీ విద్యార్థిని బమ్మిడి రంజనిను అభినందించిన వీసీ



ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన జాతీయ గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొని కేంపస్‌కు తిరిగి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటరీ బమ్మిడి రంజనికు డా.బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని అభినందనలు తెలిపారు. నెలరోజులు పాటు గణతంత్ర దినోత్సవ రిహార్సల్స్‌తో పాటు జనవరి 26న జరిగిన ఫేరేడ్‌లో పాల్గొన్న రంజని తర్వాత... దేశ రాష్ట్రపతి, ప్రధాని తదితరులతో భేటీ అయిన వాలంటరీల బృందంలో కూడా పాల్గొన్నారు. విజయవంతంగా తన న్యూఢిల్లీ పర్యటన ముగించుకొని డా.బిఆర్ఏయూకు చేరుకున్న సందర్భంగా వర్శిటీ కులపతి ఆచార్య కె.ఆర్.రజనిను మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడ తన అనుభవాలు, ప్రముఖులతో పంచుకున్న ప్రసంగాలు, పరిచయమైన వివిధ రాష్ట్రాల సంస్కృతి-సంప్రదాయాలు, జాతీయ సమైక్యత తదితర అంశాలను రంజని, వీసీకు వివరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.అనురాధ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పాలనా సమీక్ష

వర్శిటీ పాలన, సేవలు, వసతులు, సమస్యలపై కులపతి ఆచార్య కాళంగి రెమి రజని పలు సమీక్షా సమావేశాలు నిర్వహిం చారు. పరీక్షల విభాగం, రిజిస్ట్రార్ కార్యాల యం అందిస్తున్న సేవలు, ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించి మరింత మెరుగుగా, సమర్థ వంతంగా, పారదర్శకంగా, అవనీతి రహితంగా పనిచేసి డా. బిఆర్ఏయూకు మంచి పేరు తీసుకురావాలని సంబంధిత అధికారులు, సిబ్బందికు సూచించారు. ఇటీవల ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకు వచ్చిన వినతులు, ఫిర్యాదులు, సూచనలుపై కూడా సమీక్షించి వాటి పరిష్కారానికి తీసుకోవల్సిన చర్యలపై మార్గదర్శకం చేశారు. అదేవిధంగా 'డయల్ యువర్ యూనివర్శిటీ'కు అందిన ఫిర్యాదులు, సూచనలపై కూడా సమీక్ష జరిపి వాటి పరిష్కారానికి వర్శిటీ అధికారులతో చర్చించారు. అకడమిక్ క్యాలండర్ అమలు, ఆన్‌లైన్ కోర్సులు (మూక్స్) ఎంపిక, భద్రతా-పారిశుధ్య సిబ్బంది విధులు, భాద్యతలు వంటివాటిపై వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో వీసీ సమీక్షించారు.

## ప్రత్యేక ఈసి

డా. బిఆర్ఏయూ పాలకమండలి ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి 2వ తేదీన అమరావతిలో జరిగింది. వీసీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జరిగిన ఈ సమావేశానికి కులపతి ఆచార్య కె.ఆర్.రజని హాజరయ్యారు. పాలకమండలి దృష్టికి వచ్చిన పలు అంశాలను చర్చించారు. వర్శిటీ పరిధిలోని బిఇడి, డిఇడి కళాశాలల గుర్తింపునకు ఈ సమావేశం ఆమోదం తెలిపింది. పాలకమండలి సభ్యులు వర్చువల్‌గా ఈ సమావేశానికి హాజరయ్యారు.

**జెఎన్‌టియు - గురజాడ (విజయనగరం) పాలకమండలి సమావేశం ఫిబ్రవరి 28వ తేదీన జరిగింది. డా. బిఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని, ఆ యూనివర్శిటీ పాలకమండలి సభ్యురాలిగా ఈ సమావేశంలో వర్చువల్ మోడ్‌లో ఎచ్చెర్ల కేంపస్ నుంచి పాల్గొన్నారు. వర్శిటీ పరిపాలన, బోధన తదితర రంగాల బలోపేతానికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.**




## పలు కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా..

కులపతి ఆచార్య కాళంగి రెమి రజని వర్శిటీలోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జనవరి 25వ తేదీన జరిగిన 'జాతీయ బాలిక దినోత్సవం' కార్యక్రమంలో పాల్గొని పోష్ చట్టం-2013 గురించి మాట్లాడారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు మరింత భద్రత అవసరమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. మహిళా సంక్షేమానికి, భద్రతకు వర్శిటీలో అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 30న మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వర్శిటీలోని ప్రధాన గ్రంథాలయం, ఇంజనీరింగ్ కళాశాలలోని గాంధీజీ విగ్రహాలకు నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కెఆర్ రజని మాట్లాడుతూ అహింస, సత్యవాక్కు ఆయుధాలుగా సాగించిన గాంధీజీ జీవితం ఎన్నటికీ ఆదర్శనీయం, అనుచరణీయమన్నారు. ఫిబ్రవరి 13న జరిగిన కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థుల నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో పాల్గొని వీసీ మాట్లాడారు. సమయపాలన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్, విజయాలు చేరువులో ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 21వ తేదీన తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' కార్యక్రమంలో వీసీ ఆచార్య కెఆర్ రజని పాల్గొని మాతృభాషా గొప్పతనం గురించి వివరించారు. ప్రపంచీకరణలో భాగంగా అనేక భాషలు అధ్యయనం చేయాల్సి వస్తున్నప్పటికీ మాతృభాషను ఎప్పుడు మరిచిపోరాదన్నారు.





2047 నాటికి భారత్, ప్రపంచంలో నెం.1 గా నిలవ నుందని, ఈ ప్రగతి సాధించాలంటే యువత పాత్రే కీలకమని వీసీ ఆచార్య కె.ఆర్. రజని అభిప్రాయ పడ్డారు. ఫిబ్రవరి 23 న "యువ సంవాద్ - భారత్ 2047" అంశంపై వర్శిటీ ఎన్ఎస్ఎస్ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులను వీసీ అంద జేశారు.








ఉన్నత విద్యా రంగాన జిఎంఆర్ సంస్థలు కొన్ని దశాబ్దాలుగా ఎంతో ప్రశంస నీయమైన పాత్రను పోషిస్తున్నాయని వీసీ ఆచార్య కె.ఆర్. రజని అభిప్రాయ పడ్డారు. విద్యార్థి కేంద్రీకృతంగా ఈ సంస్థలు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. జి.సి. ఎస్.ఆర్. కళాశాల 31వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫిబ్రవరి 24న పాల్గొని వీసీ ప్రసంగించారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ అందరివారు అని,




ఆయన ఆశయాలు, ఆలోచనలు ప్రతీ ఒక్కరూ అనుచరించాలని వీసీ ఆచార్య కెఆర్ రజని సూచించారు. అంబేద్కర్ సామాజిక భవనం సాధన కమిటీ, రణస్థలం మండలం ముక్తంపురం కొండ దరి నిర్మిస్తున్న నూతన సామాజిక భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఫిబ్రవరి 25న వీసీ పాల్గొన్నారు.




రాష్ట్ర ఎయడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ (శ్రీకాకుళం)ల ఆధ్వర్యంలో ఎయడ్స్ మరియు హెచ్ఐవిపై అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ఫిబ్రవరి 29న డా. బిఆర్ఏయూలో నిర్వహించారు. వర్శిటీ కులపతి ఆచార్య కె.ఆర్.రజని, ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, క్రమశిక్షణ, విలువలు, సేవనిరతి కలిగి ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.అడ్డయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్.రాజశేఖరరావు, ఈ ప్రచార కార్యక్రమ జిల్లా రీసోర్స్ పర్సన్ హనుమంతు నాగభూషణరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగాంగా, ఎయడ్స్ వ్యాధి నిర్మూలనపై జిల్లాలోని పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామానికి చెందిన శ్రీ చక్రపాణి కళా బృందంచే జానపద గేయాలు, నృత్యాలుతో అవగాహన కలిగించారు.

## తనిఖీలు, పరిశీలనలు

**వీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆచార్య కె.ఆర్.రజని వర్శిటీలో పలుమార్లు తనిఖీలు జరిపారు. పరిపాలనా కార్యాలయాలు, పరీక్షల విభాగాలు, వర్శిటీ బోధనా విభాగాలు, హాస్టల్స్‌ను సందర్శించి సిబ్బంది హాజరు, పనితీరును పరిశీలించారు. అల్ట్రామోడరన్ కిచెన్‌కు పరిశీలించి పలు సూచనలు చేశారు.**





సైన్స్, ఆర్ట్స్, ఇంజనీరింగ్ కళాశాలల తరగతులను, పాఠ్యాంశాలు బోధనా తీరు, అధ్యాపకుల హాజరుశాతాన్ని పరిశీలించారు. విద్యార్థులు సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు పనివేళల్లో విభాగాల్లోనే ఉండాలన్నారు.

## దిశ- నిర్ధేశం

సుమారు 35 కోట్లు వ్యయంతో వర్శిటీలో నిర్మిస్తున్న జి+ తరహా నూతన పరిపాలన భవన నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం ఫిబ్రవరి 27వ తేదీన కేంపస్‌లో జరిగింది. డా.బిఆర్ఏయూ వీసీ ఆచార్య కె.ఆర్.రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి) విశాఖ రీజియన్ అధికారులు వి.శ్రీనివాసులు, ఎల్.శ్రీనివాస్‌నాయక్, జి.శ్రీనివాసరావు, పి.ఫాల్గుణరావు, రిజిస్ట్రార్ ఆచార్య బి.అడ్డయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.ఉదయ్‌భాస్కర్, వర్శిటీ సాంకేతిక సలహాదారు డా. పి.సుగుణాకర రావు, వర్శిటీ ఇంజనీర్ కె.అంజిత్‌కుమార్



తదితరులు పాల్గొన్నారు. పనులు త్వర తగతిన పూర్తిచేసి నిర్ధేశిత గడువు అయిన మార్చి 8వ తేదీ నాటికి వర్శిటీకు అంద జేయాలని వీసీ ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. పనుల్లో, నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్మాణం పూర్తిచేయాలన్నారు. పరిస రాలను పరిశుభ్రంగా, సుందరంగా చేసి వర్శిటీకు ఈ పరిపాలన భవనాన్ని అప్పగించాలని తెలిపారు.

## Briefly

**1** డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం గత ఏడాది నిర్వహించిన పలు పరీక్షలకు సంబంధించిన రీవాల్యూయేషన్ ఫలితాలను జనవరి 25న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజని విడుదల చేశారు. 2023 సంవత్సరం జులైలో జరిగిన బిటెక్ 6వ సెమిస్టర్ రీవాల్యూయేషన్, జులైలో జరిగిన యుజి కోర్సుల 2, 4, మరియు 6 సెమిస్టర్ల రీవాల్యూయేషన్, ఆగష్టులో నిర్వహించిన పీజీ మరియు ప్రొఫెషనల్ కోర్సుల 2 మరియు 4 సెమిస్టర్ల రీవాల్యూయేషన్ ఫలితాలు, విడుదలయిన వాటిలో ఉన్నాయి. అదేవిధంగా యూనివర్సిటీ అనుబంధ కళాశాలలోని బీపీఈడీ, డీపీఈడీ మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఫిబ్రవరి 7న వి.సి. విడుదల చేశారు.

**2** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో పలు విభాగాల్లో జనవరి 24న ఓటు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఎన్నికల సంఘం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలు మేరకు వర్శిటీలో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు. సైన్స్, ఆర్ట్స్, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులచే ఆయా విభాగాల అధ్యాపకులు ఓటు యెక్క విలువ, ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.

**3** డా.బిఆర్ఏయూ ఆర్ట్స్, కామర్స్, లా, ఎడ్యుకేషన్ కళాశాల పనివేళల్లో మార్పు చేశారు. ఫిబ్రవరి 26వ తేదీ నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:10 నిమిషాల వరకు బోధనా తరగతులు జరగే విధానం అములలోకి వచ్చింది.

**4** వర్శిటీలో డా. బిఆర్ అంబేద్కర్ చైర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. దానికి సంబంధించిన విధివిధానాలు, ప్రతి పాదనలు వర్శిటీ అధికారులకు రూపొంది స్తున్నారు.

**5** 2016 వరకూ సంవత్సరాంతర (ఇయర్ ఎండ్) విధానంలో చదివి కొన్ని సబ్జెక్టులు తప్పిన డిగ్రీ విద్యార్థులకు 'స్పెషల్ డ్రైవ్' నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య కె.ఆర్. రజని తెలిపారు. వీటిని ఈ ఏడాది మే లేదా జూన్ నెలల్లో నిర్వహించే ఆలోచన ఉందన్నారు.

**6** యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రాజశేఖర్ రావు రచించిన "ఎంబెడెడ్ సిస్టం విత్ మైక్రో కంట్రోలర్" అనే పుస్తకాన్ని, విసి ఆచార్య కె.ఆర్.రజిని తన ఛాంబర్లో ఫిబ్రవరి 9న ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు

**7** 'వర్సిటీ ఆంగ్ల విభాగం అధ్యాపకుడు డాక్టర్ పి. రవికుమార్ తో పాటు ముగ్గురు అధ్యాపకులు రచించిన "టీచింగ్ పొలిటిక్స్ ఇన్ ఇండియన్ కాంటెక్ట్స్" పుస్తకాన్ని వీసి ఆచార్య కె.ఆర్.రజిని, జనవరి 25వ తేదీన ఆవిష్కరించారు. ఇటువంటి పుస్తక రచనలు, ఆవిష్కరణలలో యూనివర్సిటీ అధ్యాపకులు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

**8** ఆహ్మదాబాద్ కు చెందిన గ్లోబల్ మేనేజిమెంట్ కౌన్సిల్ వారిచే "ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కార్ -2024"ను డా. బిఆర్ఏయూ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్స్ సైన్స్ విభాగం అధ్యాపకుడు డా. డి. చక్రపాణి అందుకోవడం పట్ల వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్యలు ఫిబ్రవరి 6న అభినందనలు తెలుపారు. వర్శిటీ అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధన, రచన తదితర రంగాల్లో ప్రతిభ కనపరిచి విశ్వవిద్యాలయానికి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు.

**9** డాక్టర్ బిఆర్ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యం లో మార్చి 5, 6 తేదీల్లో "వైబ్రంట్ విస్తా" పేరిట టెక్ ఫెస్ట్ నిర్వహించనున్నారు. ఫెస్ట్ లో భాగంగా ప్రాజెక్టు సమర్పణ, వెబ్ డిజైనింగ్, స్టార్టప్ తదితర సాంకేతిక ఆవిష్కరణలు, నైపుణ్యాల పైన పలు రకాల ప్రదర్శనలు వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే విద్యార్థులు ఇవ్వనున్నారు.

**10** డా. బిఆర్ఏయూ లా విభాగంలోని మూడేళ్ల ఎల్.ఎల్.బి. కోర్సులో ప్రవేశానికి జనవరి 23వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించారు. వర్సిటీ లా విభాగంలో 40 సీట్లుకు గాను కౌన్సిలింగ్ ద్వారా 29 భర్తీ కాగా, మిగతా ఖాళీలకు ఈ స్పాట్ అడ్మిషన్స్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అనుమతితో క్యాంపస్ లో జరిపారు.

**11** యూనివర్సిటీతో పాటు అనుబంధ కళాశాలలకు చెందిన సైన్సు మరియు ఆర్ట్స్ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.

**12** యూనివర్సిటీ ను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్ది "క్లీన్ క్యాంపస్"గా మార్చేందుకుగాను మార్చి మొదటి వారం నుంచి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని డా. బిఆర్ఏయూ చేపట్టనుంది.

**13** డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించిన నాలుగేళ్ల సమీకృత విద్యా కార్యక్రమం (ఐటిఇపి) లో సబ్జెక్టు కాంట్రాక్ట్ ఉద్యోగాలకు వర్శిటీ మార్చి 1వ తేదీన ఉదయం 10 గంటలకు వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది. గణితం, ఒడియా సబ్జెక్టుల్లో బోధనకుగాను ఈ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.




Printed and Published by Prof.B.Addai, Registrar, Dr.BRAU-SKL.
Editorial Members: 1. Dr. R.Tirupathi Rao, Co-ordinator, Dept.of JMC. 2. Dr. G.L.V. Prasada Rao, Co-ordinator, Media Relations, Dr.BRAU-SKL.